క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మునగాల : మండలంలోని నేలమర్రి సబ్‌స్టేషన్‌లో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నందున బుధవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల ట్రాన్స్‌కో ఏఈఈ వికాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

చిరుధాన్యాల సాగుకు అనువైన సమయమిదే

నడిగూడెం : చిరుధాన్యాల సాగుకు అనువైన సమయమిదేనని పలువురు వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలిపారు. మంగళవారం నడిగూడెం, సిరిపురం రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్‌లో పలువురు శాస్త్రవేత్తలు రైతులతో మాట్లాడారు. రాగులు, ఊదలు, అరికలు, సామలు, కొర్రలు, అండుకొర్రలు తదితర పంటలలో మెళకువలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రాయపు దేవప్రసాద్, విస్తరణాధికారులు పిచ్చయ్య, ఉపేందర్, రేణుక, రైతులు పాల్గొన్నారు.

కల్యాణమండపం నిర్మాణానికి రూ.10,116 విరాళం



విరాళం అందజేస్తున్న సుధాకర్‌రెడ్డి దంపతులు

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీకోదండ రామస్వామి ఆలయానికి అనుబంధంగా చేపట్టిన కల్యాణ మండపం నిర్మాణానికి నడిగూడెంకు చెందిన బీరవల్లి సుధాకర్‌రెడ్డి హేమ దంపతులు మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు రూ.10,116 విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు భవురిశెట్టి వెంకటరత్నం, కార్యదర్శి కొండ వెంకటసత్యనారాయణగుప్త, కోశాధికారి వందనపు సూర్యప్రకాషరావు, చెన్నూరు బాబు, బుస్సా మహేష్, దివ్వెల శ్రీనివాసరావు, గజ్జి అప్పారావు, వందనపు మోహన్, వందనపు మోహన్‌రావు, వందనపు దయాకర్, భోనగిరి ఉపేందర్, ఎస్ఎన్.మూర్తి, చంద్రమోహన్, పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నిల్వ నీటిని తొలగిస్తున్న వార్డు ఆఫీసర్లు, ఆర్పీలు

నేరేడుచర్ల : ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైనందున ప్రతిఒక్కరూ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి సూచించారు. వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో పారిశుద్ధ్యంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. నిల్వ నీటిని తొలగించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు, ఆర్పీలు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

సాగు నీటి విడుదల తేదీని ప్రకటించాలి

గరిడేపల్లి : వానాకాలం సీజన్ ప్రారంభమై రైతులు వ్యవసాయ పనులు చేసుకుంటున్నందున సాగర్ ఆయకట్టుకు నీటి విడుదల తేదీని వెంటనే ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గరిడేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఐ మండల కార్యవర్గం సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజిరెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, మామిడి శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చట్టాల పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలి

మఠంపల్లి : కార్మికుల చట్టాల పరిరక్షణకు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కన్వీనర్ ధరావత్ నెహ్రూ అన్నారు. మంగళవారం మండలంలోని మంచ్యాతండాలో జరిగిన ఆ సంఘం గ్రామ మహాసభలో ఆయన మాట్లాడారు. అనంతరం సంఘం మంచ్యాతండా గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా పల్లె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా వాంకుడోత్ సందీప్, ప్రధాన కార్యదర్శిగా అమరారపు సోమయ్య, సహాయ కార్యదర్శిగా సపావట్ రంగానాయక్‌ను ఎన్నుకున్నారు. మహాసభలో నాయకులు ఏడుకొండలు, సక్రూ, సైదులు, హనుమా, జేత్యానాయక్, గోపాల్, సతీష్, శ్రీను, రాములు, జమ్మా, వీరమ్మ, విజయ, బుల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపై చర్యలు తీసుకోవాలి

హుజూర్‌నగర్ : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అవినీతిపై చర్యలు తీసుకోవాలని వామపక్ష నాయకుడు పాలకూరి బాబు కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తహసీల్దార్ కార్యాలయంలో అవినీతిపై గ్రీవెన్స్ డేలో జి ల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు చెప్పారు.

సౌకర్యాలు నిల్.. సమస్యలు ఫుల్

డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద మౌలిక వసతులు కరువు

- విద్యుత్, తాగు నీటి సౌకర్యం రోడ్లు లేక లబ్ధిదారుల అవస్థలు
- రాత్రివేళ విషపురుగుల సంచారంతో బిక్కుబిక్కుమంటూ జీవనం



అప్పన్నగూడెంలో మౌలిక వసతులు కల్పించని డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయం

మోతె : మండలంలోని డబుల్ బెడ్ రూం ఇళ్లు సమస్యలకు నిలయంగా మారాయి. ఇళ్ల సమాదాయాల్లో కనీస మౌలిక వసతులు కరువయ్యాయి. దీంతో లబ్ధిదారులు ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వంలో మోతె మండల కేంద్రంతో పాటు విభళాపురం(నాగయ్యగూడెం), అప్పన్నగూడెం గ్రామాల పరిధిలో మొత్తం 150 డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించారు. ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేసి మూడేళ్లు గడిచింది. కానీ నాటి నుంచి నేటి వరకు ఇళ్ల వద్ద మంచినీరు, రోడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పించలేదు.

బిక్కుబిక్కుమంటూ జీవనం..

కాగా, ఊర్ల శివారులో ఇళ్లు ఉండడంతో రాత్రి సమయంలో విష పురుగులు, పాములు సంచరిస్తున్నాయని లబ్ధిదారులు చెబుతున్నారు. వీధి లైట్లు కూడా లేకపోవడంతో బయటకు భయంగా ఉందని అంటున్నారు. చివరకు సొంత డబ్బులతో కర్రలు పాతి కొంతమేర విద్యుత్ తీగలు ఏర్పాటు చేసుకొని తాత్కాలికంగా విద్యుత్ సౌకర్యం కల్పించుకున్నామని, అయినా విద్యుత్ సిబ్బంది తరచూ కరెంట్ వైర్లు తొలగిస్తున్నారని, దీంతో అంధకారంలో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచి నీటిని కూడా కొనుకొన్ని తాగాల్సిన పరిస్థితి నెలకొందని చెబుతున్నారు. రోడ్లు లేక వర్షాకాలంలో వీధులన్నీ బురదమయం అవుతున్నాయని నడవడానికి కూడా వీలు లేకుండా తయారవుతున్నాయని అంటున్నారు. పాలకులు, అధికారులు అటు వైపే కన్నెత్తి కూడా చూడడం లేదని ఆయా కాలనీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మౌలిక సౌకర్యాలు కల్పించాలి

డబల్ బెడ్ రూం ఇళ్లలో మరుగు దొడ్లు, విద్యుత్, మంచినీటి సౌకర్యం వంటి వసతులు కల్పించాలి. విద్యుత్ స్తంభాలు పాతి వీధి లైట్లు ఏర్పాటు చేయాలి. బయట చీకటిగా ఉంటుండంతో విష పురుగుల సంచారంతో రాత్రి వేళ ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటే భయపడుతున్నాం.

– సంద్ర వెంకయ్య, అప్పన్నగూడెం

ప్రతిపాదనలు పంపాం

డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్దకు విద్యుత్ లైన్ల వ్యవస్థ ఏర్పాటుకు అంచనాలు రూపొందించి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తాం.

– శాంతి, ట్రాన్స్‌కో ఏఈ

60 వేల గర్భధారణ చికిత్సలు లక్ష్యం

- జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి శ్రీనివాస్‌రావు

నేరేడుచర్ల : జిల్లాలో 60 వేల పశువులు, గేదెలకు ఉచితంగా కృత్రిమ గర్భధారణ చికిత్సలు చేయడమే లక్ష్యమని జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డి.శ్రీనివాస్‌రావు తెలిపారు. మంగళవారం నేరేడుచర్ల మండల కేంద్రంతో పాటు దిర్శించర్లలో గల పశు వైద్యశాలలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి వసతులపై ఆరా తీశారు. అనంతరం నేరేడుచర్లలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో పశు సంపదను గణనీయంగా పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత ఏడాదిలో 54 వేల పశువులకు గర్భధారణ చికిత్సలు చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది ఆ లక్ష్యాన్ని అధిగమించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. 75 శాతం సబ్సిడీపై ఐదు కిలోల గడ్డి విత్తనాల బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, అలాగే అధిక పోషక ఖనిజ లవణాలు కలిగిన మినరల్ మిక్చర్ ప్యాకెట్లు కేజీ రూ. 50 కే కోదాడలోని పశు వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, పశువులకు ఏదైన వ్యాధి సంక్రమిస్తే రైతులు వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో నేరేడుచర్ల పశు వైద్య సహాయ సంచాలకులు కె. సత్యనారాయణ, సిబ్బంది ఇస్మాయిల్ ఉన్నారు.

మట్టపల్లిలో నారసింహునికి విశేష పూజలు



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో మంగళవారం శ్రీరాజ్యలక్ష్మి చెంచు లక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహునికి అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాతసేవ, నిత్యాగ్నిహోత్రి, మూలవిరాట్ స్వామికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవారిని నూతన పట్టు వస్త్రాలతో అలంకరించి ఎదుర్కోళ్ల మహోత్సవ సంవాదం రక్తిగట్టించారు. అదేవిధంగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, రుత్విగ్వరణం, మధుపర్కపూజ,మాంగల్యధారణ తలంబ్రాలతో నిత్యకల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీఆంజనేయస్వామికి నాగవల్లీ దళాలతో ప్రత్యేక అర్చనలు చేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లి రావు, ఈవో సిరికొండ నవీన్‌కుమార్, అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం



గరిడేపల్లి : లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

గరిడేపల్లి : సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని గారకుంట తండాకు చెందిన ముగ్గురు లబ్ధిదారులకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను వారు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోతు రమేష్, మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, పెండెం ముత్యాలు, సురభి సైదులు, బాణోతు రమేష్, సుధాకర్, జలెందర్, ఫుల్‌సింగ్, వీరేందర్, సంతోష్, మోహన్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండలంలోని దాచారం గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను మంగళవారం నేరేడుచర్లలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు, పేర్వాల రంగారెడ్డి, కొణతం రాంరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ శ్రీను, పగిడి నవీన్, కోన సత్యనారాయణ, వీరబాబు, సరికొండ లక్ష్మణ్, భార్గవ సైదులు, పెండెం హరిబాబు, పెరుమళ్ల శ్రీనివాస్ ఉన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోని మల్లన్న నగర్‌కు చెందిన జక్కుల నవ్య, షేక్ హుస్సేన్ బీకి ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.50 వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు కోడి ఉపేందర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : మండలంలోని బూరుగడ్డకు చెందిన బత్తిని శైలజకు మంత్రి ఉత్తమ్ సహకారంతో సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.20 వేల విలువగల చెక్కును రాష్ట్ర ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో నాయకులు భిక్షం, గురవయ్య, సైదులు, వీరబాబు, అంజయ్య, నాగేశ్వరరావు, వీరస్వామి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని మంచ్యాతండాకు చెందిన సపావట్ అఖిలకోటేష్‌నాయక్‌కు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్ మంగళవారం స్థానికంగా అందజేశారు. కార్యక్రమంలో చెన్నాయిపాలెం మాజీ సర్పంచ్ భూక్యా నాగునాయక్, నాయకులు మాలోతు బాబునాయక్, నాగనాయక్, రాజా నాయక్ తదితరులు ఉన్నారు.

ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు



నడిగూడెం : త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులను సన్మానిస్తున్న సిబ్బంది

హుజూర్‌నగర్ : పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ లెజెండ్ వారి ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు ప్రవీణ్‌కుమార్, సతీష్ రెడ్డి, అమృత్, వనజ, శేఖర్, సతీష్‌కుమార్, జాన్ మొహమ్మద్‌ను సన్మానించారు. కార్యక్రమంలో వా సవి క్లబ్ అధ్యక్షుడు కె.పాపారావు, సెక్రటరీ వి.కొండలు, వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పి.ఝాన్సీ రాణి, వెంకటేశ్వర్లు, నిత్యశ్రీ, గీత, వరలక్ష్మి, గోపి, ప్రవీణ్, సతీష్, దయాకర్, నరసింహారావు, నానీ, కొండల్ రావు, ఆదినారాయణ పాల్గొన్నారు.

త్రిపురవరం పీహెచ్‌సీలో..

నడిగూడెం : మండలంలోని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జాతీయ డాక్టర్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు డాక్టర్ లక్ష్మీప్రసన్న, డాక్టర్ హరినాథ్‌ను సన్మానించారు. భారతరత్న డాక్టర్ బీసీ రాయ్‌ను స్మరించుకున్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది గంగ, శైలజ, మహేష్, కృష్ణమూర్తి, ఏఎస్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : డాక్టర్స్ డే సందర్భంగా మంగళవారం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని నాగిని, హోమియోపతి వైద్యాధికారిని శృతిని వాసవి, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో సత్కరించారు. అనంతరం పీహెచ్‌సీకి రూ.3 వేల విలువ గల బెడ్ షీట్స్‌ను అమ్మకు గౌరవం జిల్లా చైర్మన్ కందిబండ శ్రీనివాస్‌రావు, బాలింతలకు సూచనలు, మానసిక వికలాంగులను గుర్తించే క్యాలెండర్లను గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి అందజేశారు. కార్యక్రమంలో వనిత క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గరిణె జ్యోతి, చెరుకు కవిత, సభ్యులు రేపాల ఉర్మిల, గరిణె వాసు, చెరుకు రాము, నటరాజ్, అశోక్ తదితరులు ఉన్నారు.



హుజూర్‌నగర్ : డాక్టర్లను సన్మానిస్తున్న వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ సభ్యులు

గరిడేపల్లిలో..

గరిడేపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు వి. నరేష్, ఆయుర్వేద డాక్టర్ అనిత ను శాలువాలతో సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ శారద, సూపర్‌వైజర్ అజయ్యగౌడ్, వెంకటరమణ, సీనియర్ అసిస్టెంట్ కలీం, అశోక్, సాయి, యశోద, ఉపేందర్, కృష్ణ, శ్రీనివాస్, సరస్వతి, కవిత, అరుణ, అంజలి, సైదమ్మ, రాజకుమారి, విజయ రేణుక పాల్గొన్నారు.



నేరేడుచర్ల : డాక్టర్లను సన్మానిస్తున్న వాసవి, వనిత క్లబ్ సభ్యులు



గరిడేపల్లి పీహెచ్‌సీలో డాక్టర్లను సన్మానిస్తున్న వైద్యసిబ్బంది

అయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

అనంతగిరి : ఆయిల్‌పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని ఉద్యానవన శాఖ జిల్లా అధికారి తీగల నాగయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని త్రిపురవరం రైతు వేదికలో రైతులకు అయిల్‌పామ్ సాగుపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రస్తుత మార్కెట్‌లో ఆయిల్ పామ్‌కు అధిక డిమాండ్ ఉన్నందున రైతులు ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. అయిల్ పామ్ మొక్కలు నాటిన నాలగవ సంవత్సరం నుంచి పంట దిగుబడి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి బిందుసేద్యం, ఎరువులు, అంతర పంటలకు రాయితీలు లభిస్తాయన్నారు. ఎరువులు, అంతరపంటల యాజమాన్యానికి ఎకరాకు రూ.4200 చొప్పున మెదటి నాలుగు సంవత్సరాల పాటు ప్రోత్సాహకం అందిస్తుందన్నారు. గరిష్టంగా 12.50 ఎకరాల వరకు డ్రిప్ రాయితీ వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ డివిజన్ అధికారి అనిత, సాంకేతిక అధికారి ఎం.మహేష్, ఆయిల్‌పామ్ పతంజలి కంపెనీ మేనేజర్ జె.హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్, ఏఈఓ అన్వేష్, క్షేత్ర సహాయకులు నరేష్, లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు.



తాడువాయిలో ఆయిల్‌పామ్ మొక్కలు నాటడాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాస్

ఆయిల్‌పామ్ సాగు లాభదాయకం

మునగాల : ఆయిల్‌పామ్ సాగు లాభదాయకమని పతాంజలి ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మండలంలోని తాడువాయిలో తొగరు శ్రీనివాసరావు వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటడాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆయిల్‌పామ్ తోటలు సాగు చేయాలనుకున్న రైతులు ఆయిల్‌పామ్ కంపెనీ క్షేత్ర సహాయకుడిని సంప్రదించవచ్చన్నారు. రైతులు తొగరు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

జయరాజ్ మృతికి సంతాపం



సంతాపం వ్యక్తం చేస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

కోదాడరూరల్ : కోదాడ బాలుర జెడ్పీ ఉన్నత పాఠశాల వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు కె.జయరాజ్(52) హుజూర్‌నగర్‌లో ఎక్సైజ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. గత నెల 12 విధులు ముగించుకొని తిరిగి కోదాడకు వస్తుండగా రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. జయరాజ్ మృతి పట్ల మంగళవారం స్థానిక గ్రౌండ్‌లో వాకర్స్ అసో సియేషన్ సభ్యులు సంతాపం తెలిపారు. తక్కువ కాలంలో వాకర్స్ సభ్యుడిగా అందరితో కలిసిపోయిన జయరాజ్ మృతి చెందడం బాధాకరమని వారు అన్నారు.

డ్రెయినేజీ లేక.. వాననీరు పారక



చిలుకూరులో జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల వద్ద సీసీ రోడ్డుపై నిలిచిన వాననీరు

చిలుకూరు : చిన్నపాటి వర్షానికే చిలుకూరు మండల కేంద్రంలోని దూదియాతండా వెళ్లే రోడ్డులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద రోడ్డుపై నీరు నిలుస్తోంది. రోడ్డు పక్కన డ్రెయినేజీ లేకపోవడంతోనే వాననీరు పారక రోడ్డుపైనే నిలుస్తోంది. దీంతో బాటసారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుకు ఇరుపక్కల గల దుకాణదారులకు కూడా తిప్పలు తప్పడం లేదు. ఎన్నో ఏళ్లుగా ఈ సమస్య ఉందని, పలుమార్లు సమస్యను సంబంధిత అధికారులకు విన్నవించినా వారు పట్టించుకోవడం లేదని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామానికి ప్రత్యేక అధికారిగా ఎంపీడీఓ ఉన్నా సమస్య పరిష్కారం కావడం లేదని గ్రామస్తులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సీసీ రోడ్డుకు ఇరు పక్కల డ్రెయినేజీ నిర్మించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

విద్యార్థులకు, బ్యాగులు, నోట్ బుక్స్ అందజేత



బ్యాగులు, నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న దాతలు

చిలుకూరు : మండలంలోని బేతవోలులో గల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఆశా జ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఐ వెలిగేటి కరుణాకర్, వంశీలు స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామనర్సయ్య, ఉపాధ్యాయులు దొంగరి శ్రీనివాస్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి, దుస్తుల పంపిణీ



విద్యార్థులకు క్రీడా సామగ్రి, దుస్తులు అందజేస్తున్న దాతలు

గరిడేపల్లి : మండలంలోని పరెడ్డిగూడెం గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో 30 మంది విద్యార్థులకు ఆశ్రీ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం రూ. 19వేలు విలువ చేసే క్రీడా సామగ్రి, దుస్తులు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత కందుల పూర్ణిరామ్ కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్‌లో తమ సంస్థ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రెండు పాడి గేదెలు మృతి

నడిగూడెం: విద్యుదాఘాతానికి గురై రెండు పాడి గేదెలు మృతి చెందాయి. ఈ ఘటన మంగళవారం నడిగూడెం మండలం నారాయణపురం గ్రామంలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణపురం గ్రామానికి చెందిన మన్నెం వీరారెడ్డికి చెందిన రెండు పాడి గేదెలు గ్రామ సమీపంలో తెగిపడిన విద్యుత్ తీగలకు తగలడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాయి. మృతి చెందిన పాడి గేదెల విలువ సుమారు రూ.80వేలు ఉంటుందని, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

మోతె : జూలై 9న దేశవ్యాపంగా నిర్వహించతలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సీఐటీయూ మండల రెండవ మహా సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికుల హక్కులను మోదీ ప్రభుత్వం కాలరాస్తోందని ఆరోపించారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యతర్శి లకావత్ బాలాజీ, సీఐటీయూ మండల కన్వీనర్ దోసపాటి శ్రీనివాస్, రంగయ్య, సైదులు పాల్గొన్నారు.

వైద్యాధికారికి సమ్మె నోటీస్ అందజేత

నేరేడుచర్ల : ఈ నెల 9వ తేదీన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె నేపథ్యంలో మంగళవారం నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పున్నా నాగినికి సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు సమ్మె నోటీస్ అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి, ఆశా వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు తులసి, యశోధ, లక్ష్మి, మంజుల, స్వర్ణ, ధనలక్ష్మి, జ్యోతి, స్వప్న తదితరులు ఉన్నారు.



నేరేడుచర్ల : వైద్యాధికారికి సమ్మె నోటీస్ అందజేస్తున్న ఆశా వర్కర్లు

లేబర్ కోడ్‌లతో కార్మికులకు అన్యాయం

హుజూర్‌నగర్ : కేంద్రం 44 కార్మిక చట్టాలను కుదించి తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లతో కార్మిక వర్గానికి తీరని అన్యాయం జరుగుతుందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని గోవిందపురంలో నిర్వహించిన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) సమావేశంలో ఆయన మాట్లాడారు.కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 9వ తారీకున తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెట్టి ప్రసాద్, మండల అధ్యక్షుడు ఎం.పాపారావు, రాజు, రాము, నరేష్, ధనమూర్తి, మధు, కొండలు, మట్టయ్య, నాంజి, సుందర్‌రావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం చేయాలని తీర్మానం

మఠంపల్లి : మండడలంలోని మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో గల రెడ్డి నిత్యాన్నదాన సత్రంలో నూతనంగా నిర్మించిన ఫంక్షన్‌హాల్‌ను ఈనెల 6న తొలిఏకాదశి సందర్భంగా నిర్వహించే ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయాలని సత్రం కమిటీ అధ్యక్షుడు సాముల వెంకటేశ్వరరెడ్డి కోరారు. మంగళవారం స్థానిక సత్రంలో జరిగిన కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలిఏకాదశి పర్వదినం రోజున క్షేత్రానికి వచ్చే వేలాది మంది భక్తులకు సత్రంలో అన్నదానం చేసేందుకు కమిటీ తీర్మానించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రెడ్డి నిత్యాన్నదాన సత్రం కమిటీ జనరల్ సెక్రటరీ నాగిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ చౌదరిరెడ్డి, ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్ విజయనాయక్

నడిగూడెం : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.విజయ నాయక్ కోరారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రభుత్వం నుంచి మంజూరైన పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జానిపాషా, కర్నాటి శ్రీధర్, బుస్సా మహేష్, కృష్ణ, వీరన్న, నాగరాజు, ఈశ్వర్, మదార్, శ్రీనివాస్, రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.